RNI-TELTEL/2017/72695

7 జూలై 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :122

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## మోదీ పర్యటనకు కేసీఆర్‌కు ఆహ్వానం..

# ఈసారైనా కేసీఆర్ వెళ్తారా?


ఈ నెల 8న తెలంగాణకు వస్తున్న ప్రధాని

వరంగల్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన

ఇటీవలి కాలంలో కేంద్రంపై విమర్శలు తగ్గించిన కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8వ తేదీన తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. వరంగల్ లో రూ. 6,100 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. మోదీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆహ్వానం అందింది. అయితే ఆయన హాజరవుతారా? లేదా? అనే సందిగ్ధత నెలకొంది. 2021 సెప్టెంబర్ వరకు మోదీతో, కేంద్ర ప్రభుత్వంతో కేసీఆర్ సన్నిహితంగా మెలిగారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల కారణంగా బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తేడాలు వచ్చాయి. ఇరు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి వచ్చింది.

వివరాలు 2లో..



భారత్‌లో మధ్య తరగతి పెరుగుతోంది..

## 2031 నాటికి సగానికి తగ్గనున్న నిరుపేదలు..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచం అంతా ఆర్థికమాంద్యంతో బాధపడుతుంటే.. భారత్ మాత్రం ఈ ఏడాది జీడీపీలో టాప్ 1 స్థానంలో నిలుస్తుందని పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో భారతదేశంలో

వివరాలు 2లో..

## ధరణి ఫైల్స్

# రిలీజ్ చేస్తాం

భూదందాను ధారావాహిక గా వివరిస్త

### ధరణి రిజిస్ట్రేషన్లు రాత్రిపూట జరుగుతున్నాయి: రేవంత్ రెడ్డి

ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలు జరుగుతున్నాయన్న రేవంత్ రెడ్డి

ప్రభుత్వ భూములకు యజమానులను సృష్టిస్తున్నారని ఆరోపణ

ప్రొహిబిటెడ్ భూములకు కూడా లే అవుట్లు వేస్తున్నారని వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ధరణి పోర్టల్ అక్రమాలకు నెలవుగా మారిందంటూ తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ఎప్పటనుంచో ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ధరణి అంశంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ధరణి రిజిస్ట్రేషన్లు రాత్రి పూట జరుగుతున్నాయని ఆరోపించారు. శంకర్ హిల్స్ ప్రాంతంలో ప్రొహిబిటెడ్ భూముల విషయంలో అర్ధరాత్రి వేళ తాళం తీసి సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, మళ్లీ తాళం వేసి వాటిని ప్రొహిబిటెడ్ లిస్టు భూములు అంటున్నారని, ప్రభుత్వ భూములకు యజమానులను సృష్టించి తమ పేరు మీదకు మార్చుకుంటున్నారని వివరించారు. శ్రీధర్ గాదె వద్ద ఉన్న తాళంతో ధరణిని ఎప్పుడైనా తెరవొచ్చు, ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద మార్చేయొచ్చు అని వివరించారు. ప్రభుత్వ భూములకు యజమానులను సృష్టించడం, అనంతరం

వివరాలు 2లో..





## రాజస్థాన్ సీఎంపై పరువునష్టం దావా వేసిన కేంద్రమంత్రి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ పై పరువు నష్టం దావా నమోదైంది. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్.. సీఎం గెహ్లాట్ పై ఈ కేసు వేయగా 2023 ఆగస్టు 7న హాజరు

వివరాలు 2లో..

# చంద్రయాన్-3

## ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేసిన ఇస్రో

జులై 14న నింగిలోకి దూసుకెళుతున్న చంద్రయాన్-3

మధ్యాహ్నం 2.35 గంటలకు నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎంకే3/ఎల్వీఎమ్3

రాకెట్ ప్రయోగానికి సన్నద్ధమవుతున్న శ్రీహరికోట

చంద్రయాన్-3 ప్రయోగాన్ని ప్రతిష్మాత్మకంగా తీసుకున్న ఇస్రో

వివరాలు 2లో..



## తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఈటల రాజేందర్ ఆగ్రహం

- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని దుష్ప్రచారం చేస్తున్నారన్న ఈటల
- 2019 నుండి గెలిస్తే బీజేపీ లేదా అధికార బలంతో బీఆర్ఎస్ గెలిచాయని వెల్లడి
- కాంగ్రెస్ ఎక్కడా గెలవలేదని వ్యాఖ్య



వివరాలు 2లో..

## జగన్ తో తెలంగాణ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ

తాడేపల్లిలో జగన్ తో పొంగులేటి భేటీ

కాంగ్రెస్ లోకి షర్మిల చేరికపై చర్చించినట్లు సమాచారం

ఇటీవలే కాంగ్రెస్ లో చేరిన పొంగులేటి

వివరాలు 2లో..



## బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలన్నీ ఒక్కటే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించకుండా ఉండేందుకు కేసీఆర్, కేటీఆర్ మానవ హక్కుల కమిషన్ కు చైర్మన్, సభ్యులు లేకుండా చేశారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆరోపించారు. ధరణి పోర్టల్ తీసుకువచ్చి తమ ఛారిటీ భూములను ఆగం చేశారని ఆరోపించారు. కేసీఆర్ ను కలిసేందుకు ప్రగతిభవన్ కు వెళ్తే తనను భద్రతా సిబ్బంది

వివరాలు 2లో..

## బీహార్ లో పిడుగుల వాన... ఒక్కరోజులో 32 మంది మృత్యువాత

బీహార్ లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు


14 జిల్లాల్లో పిడుగుపాటు

రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన సీఎం నితీశ్ కుమార్

బీహార్ లో మరో 4 రోజులు వర్షాలు పడతాయన్న ఐఎండీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీహార్ లో గత కొన్ని రోజులుగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో చాలా చోట్ల పిడుగులు పడడంతో ఒక్క మంగళవారం రోజే 32 మంది మృత్యువాత పడ్డారు. 14 జిల్లాల పరిధిలో పిడుగుపాటు మరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం నితీశ్ కుమార్ పరిహారం ప్రకటించారు.

వివరాలు 2లో..




## వారిపై మొట్టమొదటి

# దగా, కుట్ర

### బండి సంజయ్ తో కలిసి కిషన్ రెడ్డి ప్రెస్‌మీట్

- కుటుంబ పాలన, అవినీతి.. అంశాలపై బీజేపీ పోరాటం చేస్తుందన్న కిషన్
- కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో పాతరేయాలని పిలుపు
- బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని ఆగ్రహం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ రెండు ప్రధాన అంశాలపై పోరాటం చేస్తోందని, ఒకటి కుటుంబ పాలన, రెండు అవినీతి అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ తో కలిసి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పాతరవేయాలన్నారు. తెలంగాణ ప్రజలు

వివరాలు 2లో..

## ప్రధాని ఎవరైనా సరే భార్య లేకుండా ఉండడం మాత్రం సరికాదు!

ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి ఆర్జేడీ అధినేత వ్యాఖ్య

కాబోయే ప్రధాని భార్య లేకుండా ఉండకూడదన్న లాలూ

కొన్నిరోజుల క్రితం పెళ్లి చేసుకోవాలని రాహుల్ కు సూచన

వివరాలు 2లో..



# ధరణి ఫైల్స్ రిలీజ్ చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ఆ భూములను బదలాయించడం, ఆ తర్వాత వాటిని లే అవుట్లు వేసి అమ్ముకోవడం... ఈ తతంగం ఇలా నడుస్తోందని రేవంత్ వెల్లడించారు. ధరణి పోర్టల్ సాయంతో కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని అన్నారు.
ధరణి పోర్టల్ ఏ దేశ పౌరుడి చేతిలో ఉందో, అతడు ఎలాంటివాడో, దావూద్ ఇబ్రహీం కంటే పెద్ద మాఫియా నాయకుడో, ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ అమ్ముకునే డ్రగ్ లార్డో మనకు తెలియదు అని వ్యాఖ్యానించారు.
"దీనికి సంబంధించిన ఏ వివరాలు మనకు ఇవ్వరు, ఆ దేశం నుంచి పెట్టుబడులకు పన్నులు ఉండవు... అలాంటి వ్యక్తుల చేతుల్లోకి ధరణి పోర్టల్ వెళ్లిపోయింది. ప్రభుత్వ భూములు, మన భూములు, మన బ్యాంకు ఖాతాలు, మన ఆధార్ వివరాలు, మన్ పాన్ కార్డుల వివరాలు విదేశీ గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. ఇంతటి అత్యంత తీవ్ర నేరానికి ప్రభుత్వం పాల్పడుతోంది. దీనికంతటికీ కారకుడు శ్రీధర్ గాదె అలియాస్ గాదె శ్రీధర్ రాజు. హైటెక్ సిటీ ప్రాంతంలో క్వాంటెల్లా అనే సంస్థ పేరిట హైటెక్ సిటీ ప్రాంతంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోదండరెడ్డి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అనేక భూ అక్రమాలు జరుగుతున్నట్టు ప్రాథమిక వివరాలు రాబట్టింది" అని రేవంత్ రెడ్డి వివరించారు.

# తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఈటల రాజేందర్ ఆగ్రహం

**హైదరాబాద్** :తెలంగాణలో ఈ మధ్యకాలంలో తమ పార్టీపై కొంతమంది విషంకక్కే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గురువారం మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తమపై అసహనంతో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వరంగల్ లో జులై 8న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ నేపథ్యంలో హన్మకొండలో ఈటల మీడియాతో మాట్లాడుతూ.. ఈ సభను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో బీజేపీ చాలా బలంగా ఉందన్నారు. చాపకింద నీరులా పార్టీ విస్తరిస్తోందన్నారు. టక్కున పైకి వెళ్లడానికి బీజేపీ బలమేమీ సెన్సెక్స్ కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీతో మూడున్నరేళ్లుగా బరిగీసి, కొట్లాడిన పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. తెలంగాణ గడ్డపై తమ విజయపరంపర 2019లో ప్రారంభమైందని, ఆ తర్వాత దుబ్బాక, హుజూరాబాద్, జీహెచ్ఎంసీ, మునుగోడులో నైతిక విజయం, కరీంనగర్, వరంగల్ కార్పోరేషన్లలో గెలుపు, ఇటీవల ఉపాధ్యాయ ఎన్నికల్లో గెలుపు... వరుసగా గెలుస్తున్నామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణలో గెలిచింది బీజేపీ లేదా అధికార, డబ్బు బలంతో బీఆర్ఎస్ మాత్రమేనని, కాంగ్రెస్ ఎక్కడా గెలవలేదన్నారు. కానీ మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇంతగా చెబుతుంటే కొన్ని యూట్యూబ్ ఛానల్స్, పత్రికలు, టీవీ ఛానల్స్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు.
తెలంగాణలో గెలుపే లక్ష్యంగా అధిష్ఠానం ముందుకు సాగుతోందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను ఎట్టి పరిస్థితుల్లోను వదిలేది లేదని, ఆయన దోపిడీని ఊరుకునేది లేదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారన్నారు. తెలంగాణలో బీజేపీకి ఓటు వేస్తే మాత్రమే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రాంతీయ పార్టీలకు ఓటు వేస్తే అక్రమార్జన, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు.

# వారిపై మొట్టమొదటి దగా, కుట్ర

- మొదటి పేజి తరువాయి

ఇప్పటికే కేసీఆర్ ను ఇంటికి పంపించాలని కంకణం కట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. మొట్టమొదటి మోసం, దగా, కుట్రను దళితులకు చూపించారని, తాను తెలంగాణ కాపలా కుక్కలా ఉంటానని చెప్పిన వ్యక్తి దళితులకు సీఎం పదవి ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచారన్నారు. కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేంద్రం ఇచ్చిన ఇళ్లకే అతీగతీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ 15 లక్షలకు పైగా ఇళ్లు కడితే, ఇక్కడ భగవంతుడికే తెలియాలన్నారు.
ఎన్నో పోరాటాల తర్వాత ఏర్పడిన తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బందీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నయా నిజాం తరహా పాలన సాగుతోందన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగటం లేదన్నారు. నిరంకుశ పాలనకు పాతరేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ఫామ్ హౌస్ కు పరిమితం చేయాలన్నారు. పాతబస్తీలో మెట్రో రైలు ఎందుకు ఉండదని ప్రశ్నించారు.
తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధికారంలో ఉండటానికి వీల్లేదన్నారు. ఈ నెల 8న జరిగే మోదీ బహిరంగ సభలో అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

## 75 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం చేయనీ విధంగా కేసీఆర్ సర్కార్ చేస్తుంది



75 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం చేయనీ విధంగా కేసీఆర్ సర్కార్ చేస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మనాయక కల్యాణ మండపంలో జిల్లా లోని 1650 మందికి పోడు భూముల పట్టాల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అనాడు నీళ్ళు, నిధులు, ఉద్యోగాల కోసం పోరాటం చేసామన్నారు. కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీర్చుకున్నమని తెలిపారు. 73 వేళ కోట్లతో 60 లక్షల పైగా రైతుల ఖాతాల్లో రైతు బంద్ జమ చేశామని గుర్తు చేశారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని అన్నారు. 2 లక్షల 20 వేళ ప్రభుత్వ రంగం లో ఉద్యోగులు ఇచ్చామన్నారు. ఉద్యమ పునాది కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.
జల్, జంగల్, జమీన్ అనే విధంగా పట్టాలు ఇచ్చామని అన్నారు. కోమురు భీం స్ఫూర్తితో ఉన్నామని, 3416 తండాలను గ్రామ పంచాయితీలగా మార్చమని కేటీఆర్ తెలిపారు. 6 శాతం నుండి 10 శాతం వరకు రిజర్వేషన్ పెంచామన్నారు. పోడు భూములకు హక్కులు ఇస్తున్నామనిత తెలిపారు. 1 లక్ష 50 వేళ మందికి 4 లక్షలకు పైగా పట్టాలు ఇస్తున్నామని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 2058 ఎకరాలు,1650 మందికి పట్టాలు ఇస్తున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. పోడు పట్టాలు పొందిన వారికి తక్షనమే రైతు బందు, రైతు భీమ సౌకర్యం ప్రారంభం అవుతుందని అన్నారు. 75 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం చేయనీ విధంగా కేసీఆర్ సర్కార్ చేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

## బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలన్నీ ఒక్కటే

- మొదటి పేజి తరువాయి

అడ్డుకున్నారని చెప్పారు. ప్రభుత్వ అవినీతిపై తాను ప్రశ్నిస్తున్నందు వల్లే భయపడి కేసీఆర్ తనను కలవలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలన్నీ ఒక్కటే అన్నారు కేఏ పాల్. కేసీఆర్ మిత్రుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అని చెప్పారు. తాను పేద ప్రజల కోసం పోరాటం చేస్తుండడం వల్లే తనను బీఆర్ఎస్ వాళ్లు ప్రధాన ప్రతిపక్షం అంటున్నారని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానన్నారు. తన డబ్బు అంతా అమెరికాలో ఉందని, దాన్ని తీసుకువచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తానన్నారు. ఆరు నెలలుగా మానవ హక్కుల కమిషన్ కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు చైర్మన్లు ఎవరూ లేరని చెప్పారు కేఏ పాల్. వారం రోజుల్లో మానవ హక్కుల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్లకు చైర్మన్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రెస్ మీట్ లోనే జస్టిస్ చంద్రకుమార్ కు కేఏ పాల్ ఫోన్ చేశారు. మానవ హక్కుల కమిషన్ కు చైర్మన్ గా ఉంటారా..? అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వానికి మీ పేరును సూచిస్తానని చెప్పారు.

## మోదీ పర్యటనకు కేసీఆర్‌కు ఆహ్వానం.. ఈసారైనా కేసీఆర్ వెళ్తారా?

- మొదటి పేజి తరువాయి

ఈ రెండేళ్ల కాలంలో తెలంగాణకు మోదీ పలుమార్లు వచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం కేసీఆర్ ను ఆహ్వానించినప్పటికీ ఆయన ఒక్కసారి కూడా హాజరుకాలేదు. అన్ని సందర్భాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రధానికి ఆహ్వానం పలికి, వీడ్కోలు పలికేవారు. అయితే గత కొంత కాలంగా బీజేపీపై కేసీఆర్ విమర్శలు తగ్గించారు. దీంతో, మోదీ పర్యటనకు కేసీఆర్ హాజరవుతారా? అనే అంశంపై రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# ఐఐటీ హైదరాబాద్ లో స్టూడెంట్స్ ఆందోళన.. ఫీజుల పెంపుపై గళం

ప్రీమియర్ ఇన్‌స్టిట్యూషన్‌లో అరుదైన ఘటనగా భావించిన హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన పీహెచ్‌డీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఫీజుల పెంపుపై అధికార యంత్రాంగం ఉదాసీనతకు వ్యతిరేకంగా జూలై 5న నిరసన తెలిపారు. సంస్థ పేరు బయటికి వస్తుందేమోనని భయంతో వారు పేరు చెప్పడానికి ఇష్టపడడం లేదు. ఈ క్రమంలో 200 పైగా మంది ఇన్స్టిట్యూట్ విద్యా భవనంలోనికి వచ్చారు.
జూన్ నుంచి ఫీజుల పెంపుపై అడ్మినిస్ట్రేషన్ కు అనేక ఇమెయిల్‌లు పంపినప్పటికీ, వారు విద్యార్థుల అభ్యర్థనలను పట్టించుకోలేదని నిరసన తెలిపిన విద్యార్థులు ఆరోపించారు. నిరసనకారుల ప్రకారం ప్రతి సెమిస్టర్‌లో ఫీజులు పెరుగుతున్నాయి. విద్యార్థులు తమపై విధించే వివిధ "ఎస్టాబిలిష్మెంట్" ఫీజులపైనా ఫిర్యాదు చేశారు. యూనివర్శిటీకి చెల్లించే మెస్, హాస్టల్ ఫీజుల పైన, ఇతర ఫెసిలిటీస్ ఛార్జీల పేరుతో రూ. 10 వేలు చెల్లించాలని కోరుతున్నారన్నారు.
'స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్థాపనకు కూడా తమనే చెల్లించాలంటున్నారని, దాన్ని ప్రభుత్వం, ఇన్స్టిట్యూట్ చూసుకోవాలి కదా" అని వారు ప్రశ్నించారు. %××ం% విద్యార్థి మండలి, అధికారులు.. విద్యార్థులు పంపిన ఇమెయిల్‌లలోని సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. ఫలితంగా ఇది నిరసనకు దారితీసింది. "విద్యార్థులు ఈ విధమైన సంఘీభావం చూపించడం ఇదే మొదటిసారి" అని నిరసనకారులు చెప్పారు.
దాదాపు మూడు గంటలకు పైగా ఈ నిరసన దీక్ష కొనసాగింది. అధికారులు పట్టించుకోకపోవడంతో నిరసనకారులు అకడమిక్ భవనంలోకి ప్రవేశించారు, వారితో చర్చలు జరపాలని డైరెక్టర్‌పై ఒత్తిడి తెచ్చామని విద్యార్థులు తెలిపారు. ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ తమకు అనుకూలంగా



రెస్పాన్స్ ఇవ్వలేదని నిరసనకారులు చెప్పారు. విద్యా మంత్రిత్వ శాఖ నుంచి వచ్చే నిధుల లేమి కారణంగా ఫీజు పెంపులున్నాయని.. విద్యార్థులు సౌకర్యాలు పొందుతున్నందున నిర్వహణ కోసం చెల్లించాల్సిన అవసరం ఉందని డైరెక్టర్ సమర్థించారు. ఈ చర్చల తర్వాత, విద్యార్థులు సరైన పరిష్కారానికి రావాలని డైరెక్టర్ సూచించడంతో.. రెండు రోజుల నిరీక్షణకు విద్యార్థులు అంగీకరించారు.

## బీహార్ లో పిడుగుల వాన... ఒక్కరోజులో 32 మంది మృత్యువాత

- మొదటి పేజి తరువాయి

రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బీహార్ లో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఇవాళ ఈశాన్య, నైరుతి బీహార్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## ప్రధాని ఎవరైనా సరే భార్య లేకుండా ఉండడం మాత్రం సరికాదు!

:2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయి. ఈ కూటమిలో ఉన్న ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ గురువారం ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి.. ప్రధాని కచ్చితంగా భార్య లేనివాడు ఉండకూడదంటూ షాకింగ్ కామెంట్ చేశారు. ఈరోజు లాలూ విలేకరులతో మాట్లాడుతూ... దేశ ప్రధాని ఎవరైనా వారు కచ్చితంగా భార్యతో ఉండాలన్నారు. భార్య లేకుండా ప్రధాని నివాసం వుండడం సరికాదన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనైనా ఈ నియమాన్ని తప్పవద్దని వ్యాఖ్యానించారు. అంతకుముందు, పెళ్లి చేసుకోవాలంటూ రాహుల్ గాంధీకి లాలూ ప్రసాద్ సూచించారు. ప్రతిపక్ష కూటమిలో కాంగ్రెస్ ప్రధాన పార్టీగా ఉంది. ఈ కూటమి నుండి రాహుల్ గాంధీయే ప్రధాని అభ్యర్థి అని కాంగ్రెస్ భావిస్తోంది. ఇప్పుడు భార్య లేనివారు ప్రధానిగా ఉండకూడదన్నారు.లాలూ ఇంకా మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీలకు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కనీసం 300 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏ అవినీతి నాయకుడిని వదిలేది లేదన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. కరప్ట్ పొలిటీషియన్స్ కన్వీనర్ మోదీయే అని ఎద్దేవా చేశారు. ఇందుకు నిదర్శనం మహారాష్ట్ర రాజకీయాలే అన్నారు.

## జగన్ తో తెలంగాణ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ

ఏపీ ముఖ్యమంత్రి జగన్ తో తెలంగాణ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి సీఎంతో భేటీ అయ్యారు. ఏపీ సీఎంతో పొంగులేటి భేటీ ఆసక్తికరంగా మారింది. వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది. షర్మిల కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం గత కొంత కాలంగా జరుగుతోంది. మరోవైపు ఇటీవల ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ సమక్షంలో పొంగులేటి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే.ల

## భారత్‌లో మధ్య తరగతి పెరుగుతోంది.. 2031 నాటికి సగానికి తగ్గనున్న నిరుపేదలు..

- మొదటి పేజి తరువాయి

మధ్యతరగతి వర్గం వేగంగా విస్తరిస్తోందని.. అలాగే 2031 నాటికి పేదల సంఖ్య దాదాపుగా సగానికి తగ్గుతుందని పీపుల్స్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ అండ్ ఇండియాస్ సిటిజన్ ఎన్విరాన్‌మెంట్ బుధవారం విడుదల చేసిన నివేదికలో తేలింది. ఈ దశాబ్ధం చివరినాటికి భారత దేశంలో 'సూపర్ రిచ్' కుటుంబాలు ఐదు రెట్లు పెరుగుతాయని అంచనా వేసింది. పేదలు అత్యధికంగా ఉండే గ్రామీణ ప్రాంతాల నుంచే ఎక్కువ వృద్ధి కనిపిస్తుందని తెలిపింది. 2021 నాటికి 20 మిలియన్ రూపాయలను(%వి%243,230) కన్నా ఎక్కువ సంపాదిస్తున్న సూపర్ రిచ్ కుటుంబాల సంఖ్య ఐదేళ్లలో 1.8 మిలియన్లకు దాదాపుగా రెండింతలు అవుతుందని నివేదిక తెలిపింది. గ్రామాల్లో ఇటువంటి కుటుంబాల వృద్ధి 14.2 శాతం, నగరాల్లో 10.6 శాతం ఉంటుందని పేర్కొంది. 2031 నాటికి సూపర్ రిచ్ కుటుంబాలు 9.1 మిలియన్లకు పెరుగుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన వృద్ధికి తోడ్పడుతుందని తెలిపింది. 25 రాష్ట్రాల్లో 40,000 కంటే ఎక్కువ మందిని సర్వే చేసిన తర్వాత ఈ అధ్యయనం ఈ గణాంకాలను పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వాణిజ్య వ్యవసాయ వ్యాపారాలతో పాటు వ్యవసాయేతర కార్యకలాపాల్లో ఎక్కువగా నిమగ్నమయ్యారని.. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, నివేదిక రచయిత రాజేశ్ శుక్లా చెప్పారు. ఎంటర్‌ప్రెన్యూయర్లు గ్రామీణ ప్రాంతాలకు వరదల వస్తున్నారి.. ఆర్థిక వ్యవస్థను నడిపించే ఉద్యోగాలు, చిన్నవ్యాపారాలను సృష్టిస్తున్నా రని అన్నారు. గ్లోబల్ మేనేజర్లు, విదేశీ బ్యాంకులు భారతదేశంలో పెరుగుతున్న మిలియనీ ర్లకు నిలయంగా మారతున్నాయని చెప్పారు. 20185-2022 మధ్య భారతదేశంలో ప్రతీరోజూ 70 మంది కొత్త మిలియనీర్లను తయారుచేసిందని ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ అంచనా వేసింది. మిడిల్ క్లాస్ లగ్జరీ కార్లను కొనుగోలు చేయడంతో పాటు విదేశీ సెలవుల కోసం ఖర్చు చేస్తున్నారని, ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ గౌతమ్ అదానీ వంటి బిలియనీర్ల వంటి వారి వేగవంతమైన పెరుగుదలను చూస్తోందని నివేదిక వెల్లడించింది. దేశంలో ఏడాదికి 6000-36,000 వరకు సంపాదిస్తున్న 43.2 కోట్ల మధ్యతరగతి వర్గం విస్తరిస్తుందని, ఇది 2031 నాటికి 71.5 మిలియన్లకు చేరుతుందని అంచానా వేసింది. అలాగే నిరుపేదలు ఆ సమాయానికి 7.9 కోట్లలో సగాని కన్నా ఎక్కువగా తగ్గుతారని నివేదిక వెల్లడించి

## చంద్రయాన్-3 ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేసిన ఇస్రో

ఇప్పటికే రెండు దఫాలు చంద్రయాన్ చేపట్టి మిశ్రమ ఫలితాలు అందుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మూడోసారి చంద్రయాన్ చేపడుతోంది. చంద్రయాన్-3 ప్రయోగానికి మూహూర్తం ఖరారు చేసింది. జులై 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3లో భాగంగా జీఎస్ఎల్వీ-ఎంకే3, లేక, ఎల్వీమ్3 నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగం కోసం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రం సన్నద్ధమవుతోంది. చంద్రయాన్-2లో ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ ఉండగా... చంద్రయాన్-3లో ప్రొపల్షన్, ల్యాండర్, రోవర్ ను పొందుపరిచారు. చంద్రయాన్-2లోని ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై దిగే క్రమంలో విఫలమైన నేపథ్యంలో, అనేక మార్పులు చేర్పులతో చంద్రయాన్-3 ల్యాండర్ను అభివృద్ధి చేశారు. విక్రమ్ ల్యాండర్ కు బలమైన కాళ్లు అమర్చారు. అత్యధిక వేగంగా దిగినప్పటికీ దెబ్బతినని రీతిలో ల్యాండర్ కు రూపకల్పన చేశారు. ఇంజిన్, సెన్సర్, థ్రస్ట్ వైఫల్యాలను గుర్తించి చక్కదిద్దేందుకు అధునాతన సాఫ్ట్ వేర్ ఉపయోగించనున్నారు. చంద్రయాన్-2 నుంచి నేర్చుకున్న గుణపాఠాల నేపథ్యంలో, చంద్రయాన్-3లో సెంటర్ ఇంజిన్ లేదా ఐదో ఇంజిన్ ను తొలగించనున్నారు. ఇక, విక్రమ్ లాండర్ చంద్రుడిపై సూర్యరశ్మి సోకని ప్రాంతంలో ల్యాండైనప్పటికీ ఇంధన శక్తిని పొందేందుకు వీలుగా మరిన్ని సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్ తెలిపారు.

## రాజస్థాన్ సీఎంపై పరువునష్టం దావా వేసిన కేంద్రమంత్రి

- మొదటి పేజి తరువాయి

కావాలంటూ ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు సమన్లు ??జారీ చేసింది. సంజీవని క్రెడిట్ సొసైటీ కుంభకోణంలో సీఎం గెహ్లాట్ తనపై తప్పుడు ఆరోపణలు చేసిన నేపథ్యంలో తన పరువుకు భంగం కలిగిందంటూ షెకావత్.. గెహ్లాట్ పై రూ. 900 కోట్ల పరువునష్టం దావా వేశారు. రాజస్థాన్ ప్రభుత్వం ఈ కేసును విచారించినప్పుడు తన పేరు ఎక్కడా కనిపించలేదని షెకావత్ పేర్కొన్నారు. సంజీవని క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ స్కామ్ కు సంబంధించి జోధ్ పూర్ ఎంపీ కూడా అయిన షెకావత్ ఇన్వెస్టర్లను కోట్ల రూపాయల మేర ఛీట్ చేశారని గెహ్లాట్ ఇటీవల ఆరోపించారు.

### స్కామ్ ఎంటీ ?

సంజీవని క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ పేరిట గల ఈ సంస్థ 2019 లో రాజస్తాన్ లో ఏర్పాటయింది. సుమారు 1.46 లక్షలమంది ఇన్వెస్టర్లు గోల్ మాల్ చేసి దాదాపు రూ. 953 కోట్లకు టోపీ పెట్టారు. ప్రజలు చెల్లించే చిన్న మొత్తాలకు తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి ఈ సంస్థ నాడు నమ్మబలకడంతో అనేకమంది తమ కష్టార్జితాన్ని ఇందులో పెట్టుబడులుగా పెట్టారు. ఆ నాడు ఈ స్కామ్ లో షెకావత్ ను కూడా నిందితునిగా పోలీసులు కేసు పెట్టారు. అయితే ఆయన అరెస్ట్ కాకుండా రాజస్తాన్ హైకోర్టు గత ఏప్రిల్ లో ఉత్తర్వులిచ్చింది.

# అందోల్ కస్తూర్బా హాస్టల్ లో నాణ్యత లేని భోజనం

- అందోల్ కస్తూర్బా ఎస్ ఓ మేడంని సస్పెండ్ చేయాలి
- ఉడికి ఉడకని అన్నం నీలచారితో హాస్టల్ విద్యార్థులకు భోజనంలి
- ఎంఈఓ ఆఫీస్ నుంచి ఉన్నంత అధికారులు వస్తే కనీసం మర్యాద ఇవ్వని అందోల్ కస్తూర్బా గాంధీ హాస్టల్ ఎస్ ఓ మేడం
- కనీసం విద్యార్థులకు కూరగాయలు గుడ్లు అరటి పండ్లు ఇవ్వలేనటువంటి అందోల్ కస్తూర్బా ఎస్ ఓ మేడం
- ఉన్నంత అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్





**మెదక్ జిల్లా శుభ తెలంగాణ :**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ అందోల్ కస్తూర్బా హాస్టల్ లో విద్యార్థులే లంచ్ టైం లో వడ్డించుకోవడం జరుగుతుంది అక్కడున్నటువంటి వర్కర్స్ విద్యార్థులకు పెట్టడం లేదు విద్యార్థులే వడ్డించుకుని తినే పరిస్థితి నెలకొంది అని అన్నారు అందోల్ కస్తూర్బా లో స్పష్టమైన ఆహారం పెట్టకుండా ఉడకని అన్నంతో నీలచారుతో విద్యార్థుల భోజనం చేస్తూ అర్ధ ఆకలితో అలమటిస్తున్నారు ప్రభుత్వం నిబంధనల ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు మూడు రోజులు అరటి పండ్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వకుండా వాటిని అమ్ముకుంటున్నారు రోజు గుడ్డు అరటిపండు స్నాక్స్ ఇస్తున్నారా అని అడిగితే ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పుతున్నారు అరటి పండ్లు కాయల రూపంలో ఉన్న వాటిని తీసుకొచ్చి ఇంజక్షన్స్ మరియు ఇతర రసాయనాలు వాడిన అరటి పండ్లు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు దీనితో విద్యార్థులు అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుంది మెన్ను ప్రకారం విద్యార్థులకు టిఫిన్స్ కూడా సరిగ్గా పెట్టడం లేదు విద్యార్థులకు కూరగాయలు కూడా ఏచ్చీ పచ్చి కర్రీ చేసి పెట్టడం జరుగుతుంది ఇదేంటని ఉన్నతాధికారులు వచ్చి కస్తూర్బా హాస్టల్ అడిగితే మీకేం సంబంధం లేదంటూ వాళ్ళమీదికే ఇష్టానుసారంగా మాట్లాడడం జరిగింది అలాగే కస్తూరిబా పాఠశాల అధ్యాపకులు సమయానికి రాకుండా ఇష్టానుసారంగా రావడంతో సిలబస్ కూడా జరగడం లేదని విద్యార్థులు చెప్పుకొచ్చారు హాస్టల్లో సమస్యలు తల్లిదండ్రులకు కానీ బయటి వాళ్లకి కాని చెప్పితే తీసి పంపుతామని విద్యార్థులకు బెదిరింపులకు భయపెడుతున్నారు కాబట్టి విద్యార్థులకు భయపెడుతూ పెట్టిందే తినాలని బెదిరిస్తున్న అందోల్ కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ మేడం ను సస్పెండ్ చేయాలని అన్నారు లేనియెడల కమిషనర్ కు ఫిర్యాదు చేయవలసి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి రేణు కుమార్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి, బి ఆర్ యస్ కుమ్మక్కు రాజకీయాలు





**శుభ తెలంగాణ :**దోపిడీ వర్గం తో సిపిఐ, సిపిఎం పొత్తుల తో బలపడుతున్న మనువాదం. యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం లో యంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్.

యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశాలు జూలై 4,5,6 తేదీలలో హైదరాబాద్ ఓంకార్ భవన్,బాగ్ లింగం పల్లి లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపు రావు గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ గారు మాట్లాడుతూ.. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం రానున్న సాధారణ ఎన్నికల్లో లబ్ది కోసం దేశం లో రాజకీయ విచ్చిన్నత లు అప్రజాస్వామిక పద్దతుల్లో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం బిజెపి అసహనం అహంభావం స్పష్టంగా బయట పడుతున్నాయని ఇది ప్రజాస్వామిక రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని అన్నారు.

మణిపూర్ రావణా కాష్టం లాగా కాలుతున్న ఆ శవాలపై తన రాజకీయ భవిష్యత్తు నిర్మాణం చేస్తున్నది అని ఆరోపించారు. దేశంలో రాజకీయ పార్టీలు అన్నింటినీ విచ్ఛిన్నం చేస్తూ ఆ పార్టీలు నేతలపై ఈ డి ని ,సిబిఐ అని, కోర్టులను ఉపయోగించి దాడులు చేస్తూ అవినీతి పరులని ముద్రలు వేస్తూ లొంగదీసుకుంటున్నది. అని మరి బిజెపి లో చేరగానే పవిత్రులు ఎలా అవుతున్నారని ఇలా నిన్న మొన్న మహారాష్ట్ర లో జరిగిన పరిణామాలు అని అన్నారు. తెలంగాణ లో కేసిఆర్ కూతురు కవిత పై లిక్కర్ కేసు రాగానే బి ఆర్ యస్, బిజెపి ముందు సాగిలపడిందని అంతకంటే ముందు బి ఆర్ యస్ తో సిపిఐ, సిపిఎం లు పొత్తులకు వెంపర్లాడటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. వామపక్ష పార్టీలు బి ఆర్ యస్ వెంట పోతుంటే,బి ఆర్ యస్ - బి జె పి వెంట పోతుందన్నారు.ఈ విధానానికి యంసిపిఐ(యు) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సిపిఐ, సిపిఎం అవకాశ వాద రాజకీయాలు మాని కమ్యూనిస్టు, వామపక్ష ఐక్యతకు యంసిపిఐ(యు) చేస్తున్న కృషికి కలిసి రావాలి అని పిలుపునిచ్చారు. యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం బలోపేతం చేయడానికి జూలై 15,16 తేదీలలో నాగార్జునసాగర్ లో అన్ని ప్రజా సంఘాల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించటం జరుగుతుందని, ఈ సమావేశాలను విజయవంతం చేయాలని అన్నారు. నిఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్,వి, తుకారాం నాయక్, కుంభం సుకన్య, మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు పి భూమయ్య, మాలోతు జబ్బార్ నాయక్, వసుకుల గోపి, నీల రవీందర్, మైదం శెట్టి రమేష్, తాండ్ర కళావతి, పి బాగ్యమ్మ, ఏ పుష్ప,రాగ సుధా, సుజాత, మాస్ సావిత్రి,కర్రోళ్ళ శ్రీనివాస్, గడ్డం నాగార్జున, కంచె వెంకన్న, నాగెల్లి కొమురయ్య, గాదె మల్లేశం, తుడుం అనిల్ కుమార్, పోతుగంటి కాశి, ఈ కిష్టయ్య,తదితరులను పాల్గొన్నారు.

# ధర్మం కోసం దేశం కోసం,కదం కదం కలుపుతూ





- ఇంటి కి బీరు, వీధి కి బారు కాదు కేసీఆర్...
- పేద ప్రజల రక్తంతో వచ్చిన ఆదాయాన్ని ఖజానాగా నింపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం..
- ఇక బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి చలమగీతం పాడాలి.
- మద్యం యొక్క ఆదాయంతో సంక్షేమ పథకాలు కాదు కెసిఆర్...
- ప్రజల ప్రజల యొక్క అభిప్రాయాలతో సహజ వనరులతో సంక్షేమ పథకాలు అందించాలి.
- బిజెపి నాయకులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్....

**డాక్టర్ ఏ ఎస్ రావు నగర్, జులై 6, (శుభ తెలంగాణ)** మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా" గురువారం ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి సభను ఏ.ఎస్.రావు నగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో బిజెపి నాయకులు వెంకటాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే.ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సభకు బిజెపి కార్యకర్తలు,యువకులు,ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ ధర్మం కోసం దేశం కోసం, కదం కదం కలుపుతూ పదం పదం పాడుతూ బిజెపి ని గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.అలాగే ఏఎస్ రావు నగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి బిజెపి పార్టీ గెలుపు పథకాన్ని ఎగరవేద్దామని తెలిపారు.గతంలో తన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజల అభీష్ట మేరకే తను నడుచుకునేవాడినని ఈ సందర్భంగా ఒక విషయాన్ని వారు నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు పక్కనే ఉన్న నేతాజీ నగర్ లో వైన్ షాప్, మొదలుకొని బార్ వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే స్పందించి అలాంటి వైన్ షాపులను శాశ్వతంగా మూసివేసామని ప్రజల క్షేమమే మా ధ్యేయమని ప్రజల కోసం నియోజకవర్గ పరిధిలో ఎలాంటి కఠిన నిర్ణయాలైన తీసుకోవాల్సి వచ్చిందని ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సంఘటనని తెలిపారు. కానీ మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవాలంట్టే సహజ వనరులతో, మానవ వనరులతో, ఖనిజ వనరులతో ప్రభుత్వానికి ఉన్న సరళితో ఆదాయ వనరులను సంపాదించుకోవాలి.కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగున్నర కోట్ల ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతుందని,వారి యొక్క శారీరకమైన శ్రమను దోపిడీ చేస్తుందని.ఇంటికి బీరు, వీధికి బారు తీసుకువచ్చి 43 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని పేద,మధ్యతరగతి ప్రజల నుండి మద్యం ముసుగులో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదాయాన్ని సంపాదించుకుంటుందని. అలాగే తప్ప తాగి వేగంతో వెళ్లి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని ఎన్నో ఆక్సిడెంట్లు జరిగాయని.అనేక చోట్ల మానభంగాలు,హత్యలు మొదలగు దోపిడీలు, అసాంఘిక కార్యకలాపాలు,జరుగుతున్నాయని వీటన్నిటికీ కారణం కేవలం మధ్యమేనని వారు మండిపడ్డారు .మద్యం యొక్క ఆదాయంతో సంక్షేమ పథకాలు కాదు. ప్రజల అభిప్రాయాన్ని తీసుకుని సహజ వనరులతో, మానవ వనరులతో, ఖనిజ వనరులతో ఆదాయం పెంచుకొని ఈ సంక్షేమ పథకాలను కొనసాగించాలని కానీ మద్యం యొక్క మత్తులో వచ్చిన పేద ప్రజల రక్తంతో వచ్చిన ఆదాయంతో కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఇక బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి చలమగీతం వాడాల్సిన సమయం వచ్చిందని ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజలు రాష్ట్రంలో బిజెపి పాలనను కోరుకుంటున్నారని బిజెపి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు,బూత్ లెవెల్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని. నూతన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షులు హరీష్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మా రెడ్డి,మౌలాలి కార్పొరేటర్ బండారి శ్రీవాణి,పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్,రోహిత్ కుమార్ కార్యకర్తలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అందోల్ కస్తూర్బా హాస్టల్ లో నాణ్యత లేని భోజనం

**శుభ తెలంగాణ :** ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ అందోల్ కస్తూర్బా హాస్టల్ లో విద్యార్థులే లంచ్ టైం లో వడ్డించుకోవడం జరుగుతుంది అక్కడున్నటువంటి వర్కర్స్ విద్యార్థులకు పెట్టడం లేదు విద్యార్థులే వడ్డించుకుని తినే పరిస్థితి నెలకొంది అని అన్నారు అందోల్ కస్తూర్బా లో స్పష్టమైన ఆహారం పెట్టకుండా ఉడకని అన్నంతో నీలచారుతో విద్యార్థుల భోజనం చేస్తూ అర్ధ ఆకలితో అలమటిస్తున్నారు ప్రభుత్వం నిబంధనల ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు మూడు రోజులు అరటి పండ్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వకుండా వాటిని అమ్ముకుంటున్నారు రోజు గుడ్డు అరటిపండు స్నాక్స్ ఇస్తున్నారా అని అడిగితే ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పుతున్నారు అరటి పండ్లు కాయల రూపంలో ఉన్న వాటిని తీసుకొచ్చి ఇంజక్షన్స్ మరియు ఇతర రసాయనాలు వాడిన అరటి పండ్లు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు దీనితో విద్యార్థులు అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుంది మెన్ను ప్రకారం విద్యార్థులకు టిఫిన్స్ కూడా సరిగ్గా పెట్టడం లేదు .

# తన ఉన్నత డీగ్రీ సర్టిఫికెట్ పోయిందని ఉన్నత అధికారులను సంప్రదించిన బాధితురాలు.

**శుభ తెలంగాణ :** ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యని అభ్యసించి ఉతీర్ణత పొంది సంపాదించుకున్న సర్టిఫికెట్ పోయిందని స్థానిక పోలీస్ ఉన్నత అధికారులను బాధితురాలు అబ్బడి అరుణ ప్రభ ఆశ్రయించింది.వివరాల్లోకి వెళితే అబ్బడి అరుణ ప్రభ తండ్రి అబ్బండి రవీంద్ర రెడ్డి.ప్రైవేటు ఉద్యగం వీరి కొంపల్లి లోని అద్దెకు ఉంటూ జీవనం కొనసాగుతున్నారు.పనుల నిమిత్తం కొంపల్లి నుండి ఉప్పల్ బయల్దేరి వస్తున్న తిరుగు ప్రయాణంలో తన వెంటా తీసుకెళ్లిన డాక్యుమెంట్ ఫెయిల్ కనిపించలేదని అందులో తన ఇతర గుర్తింపు కార్డులతో సహా తన డీగ్రీ ఉతీర్ణత సర్టిఫికేట్ కనిపించలేదని దానికోసం సోషల్ మీడియా ద్వారా సమాచారం అందిస్తూ ఉన్నత అధికారులను సంప్రదించానని ఎవరికైనా దొరికితే వెంటనే తమను సంప్రదించాలని ప్రజలను బాధితురాలు కోరారు.తన సెల్ నెంబర్:-8247839141

# చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్ లకు వినతి పత్రం...

## పద్మశాలి భవన నిర్మాణానికి 500 గజాల స్థలం కేటాయించాలి.....




**మేడ్చల్/కీసర జూలై 6 (శుభ తెలంగాణ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న 500 పద్మశాలి కుటుంబాల సంక్షేమం భవనం కోసం 500 గజాల స్థలం కేటాయించాలని.నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి కమిషనర్ వాణి రెడ్డిలకు నాగారం పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ నగరం మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలీలతో తన ప్రత్యేక అనుబంధం ఉందని పద్మశాలిల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పద్మశాలీలు కోరిన సంక్షేమ భవన స్థలం కొరకు స్థానిక మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పద్మశాలిలకు తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో గత 25 సంవత్సరాలుగా.దాదాపు 500 లకు పైగా పద్మశాలి కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని.మా సంఘ సంక్షేమం కోసం 500 గజాల స్థలాన్ని.నాగారం మున్సిపాలిటీ పరిధిలో కేటాయించాలని చైర్మన్ చంద్రారెడ్డికి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ కమిషనర్ లకు విజ్ఞప్తి చేశామని వారు సానుకూలంగా స్పందించారని పద్మశాలి సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాగారం పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు,వెంగల మధుసూదన్ బొద్దు రవి.దుడక రమేష్ తో పాటు కమిటి అధ్యక్ష కార్యవర్గ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 24వ వార్డు అధ్యక్షులు ఉమర్ ఆరోగ్య నిమిత్తం ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణం లోని 24 వ వార్డు అధ్యక్షులు ఎస్ ఎం ఉమర్ ఆరోగ్య నిమిత్త%శీ% ఈరోజు ఆ వార్డుకు చెందిన నాయకులు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యల్లమందల శ్రీనివాస రావు , కాకరపర్తి సాంబశివరావు, యల్లమందల పోతురాజు, రజనీ, సుంకర లీలావతి, సయ్యద్ మస్తాన్ వలి, షేక్ కరిముల్లా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం చౌదరిగుడా గ్రామంలో సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ మృతురాలి నివసిస్తున్న లహరి ఓల్డ్ ఏజ్ కి ఆర్థిక సహాయం అందేజేస్తున్న చిత్రం చౌదరిగూడ గ్రామం ఎల్లమ్మ కాలనీ లహరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో సరోజ అనే ఆమె అనారోగ్యం తో మృతి చెందింది. గౌరవ సర్పంచ్ శ్రీమతి%డ%శ్రీ బైరు రమాదేవి రాములు గౌడ్ సమాచారం అందగానే వారికి వెంటనే తమ సొంత డబ్బులు ఖర్చుల కోసం 5000 వేల రూపాయలను పంపించి తెరాస ఘట్కేసర్ మండల అధ్యక్షురాలు మంగా చేతుల మీదగా వారిని చూసుకున్న లహరి ఓల్డ్ ఏజ్ యజమానిరాలు రాధిక కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి ,సుబ్బారావు పాల్గొన్నారు.

# ఇద్దరిపై కేసు నమోదు

**శుభ తెలంగాణ :**నాదెండ్ల:స్వాధీనం మండలంలోని గణపవరంలో పెంట్యేల వీరయ్యకు చెందిన ఎండీయూ రేషన్ వాహనాన్ని బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఆపరేటర్కు బదులు వీరాంజనేయులు అనే డీలరు నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నారు. ఇతని వద్ద వీరయ్య చేతి వేలును పోలిన నకిలీ బయోమెట్రిక్ రబ్బరు తొడుగు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు డీలర్ వీరాంజనేయులు, ఎండీయూ ఆపరేటర్ ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



**శుభ తెలంగాణ :**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గురువారం తల్లాడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి, సమ్మెను ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరావు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు,పాల్గొని ప్రసంగిస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి డిమాండ్లు మొత్తం న్యాయమైనవి, చట్టబద్ధమైనవి అని అన్నారు. అతి తక్కువ వేతనాలు ఇస్తూ, వారితో వెట్టి చాకిరీ చేయించుకోవడమే కాకుండా ఆ తక్కువ వేతనాలు కూడా ప్రతినెలా చెల్లించడం లేదన్నారు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కార్మికుని కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. చెత్తాచెదారం దుర్గంధ వాసనల మధ్య పని చేస్తూ, ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ, వారు అనారోగ్యానికి గురైతే వైద్య సదుపాయం కూడా లేదన్నారు. చాలీ చాలని వేతనాలతో గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల యొక్క సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవి కావున సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సానుకూలంగా స్పందించి, సమ్మెకు సహకరించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారి వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ట్రెజరరీల ద్వారా వేతనాలు చెల్లించాలని, పి అర్ సి నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19000 చెల్లించాలని, ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600, ఇతర సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణిస్తే 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని, వయసు మీరిందని కార్మికున్ని తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా, ఏఐటియుసి జిల్లా నాయకులు శివరామకృష్ణ,సిఐటియు మండల అధ్యక్షుడు యస్ కె మస్తాన్ గ్రామపంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రామకృష్ణ కృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు,వీరారెడ్డి,సత్యం, రవి,నాగయ్య,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మె




**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ అయిన కారోబార్ బిల్ కలెక్టర్ స్లీపర్స్ ఎలక్ట్రిషన్ వాటర్ మాన్ డ్రైవర్ తదితరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా దశల వారి పోరాటాలు వారి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోరుతూ ఈ క్రింది డిమాండ్ల సాధనకై జులై 6న రాష్ట్రవ్యాప్తి నిరవధిక సమ్మెలో పాల్గొనడం జరిగింది. సమ్మె యొక్క డిమాండ్స్

1. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలి. 2. జీవో నెంబర్ 60 ప్రకారం బేసిక్ వేతనాలు చెల్లించాలి. 3 జీవో నెంబర్ 51 ను సవరించాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. 4. కారోబార్, బి ల్ కలెక్టర్ కు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. 5. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి. 6. ప్రతి నెల రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి. 7. ప్రతి వర్కర్ కు ఇన్సూరెన్స్ ప్రమాద బీమా సౌకర్యాలు 10 లక్షలు ఇవ్వాలి. 8.కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలి, ప్రజా ప్రతినిధులు అధికారుల ఒత్తిడి అరికట్టాలి వారిపై చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. ఎస్ డి ఎల్ సి నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు సమ్మెకు మద్దతు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో సిఐటియూ బయ్యారం మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం. బయ్యారం మండల 29 గ్రామపంచాయతీల %స్త్రజు% వర్కర్స్ ఆదిశేషులు, వెంకట్ రెడ్డి ,ఐలయ్య అఖిల్ చారి, వెంకన్న ,రేణుక, శ్రీను, యకంబ్రం,సైదులు,మల్లేష్,రమేష్,రాంబాబు, అశోక్ ,ఎల్లమ్మ,స్వామి, రంభై, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు

## అధికార బలంతో కాంగ్రెస్ ఫ్లెక్సీలు తీసివేత

- రాహుల్ ఆధ్వర్యంలో చేరిన ఝాన్సీ రెడ్డి ఫ్లెక్సీలు తీసివేత
- ఎర్రబెల్లికి భయం పట్టుకుంది....ప్రజలు
- తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



**శుభ తెలంగాణ :**అధికార బలంతో అపోజిషన్ పార్టీల ఫ్లెక్సీలు పట్టణం మొత్తం మునిసిపాలిటి కార్మికుల చేత తీసివేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది..వివరోల్లికి వెళ్తే.... ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ తెలంగాణ జనగర్జనకు సభకు ముఖ్యాతిధి విచ్చేసిన ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో పాలకుర్తి నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేయబోతున్న అనుమాడ్ల ఝాన్సీ రెడ్డి రాహుల గాంధీ చేతుల మీదగా కాంగ్రెస్ తీర్థం పుచుకుంది. అయితే ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా కాంగ్రెస్ అభిమానులు తొర్రుర్ పట్టణం మొత్తం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అధికార బలంతో కొంతమంది అధికారులు మునిసిపాలిటి కార్మికుల చేత ఝాన్సీ రెడ్డి ఫ్లెక్సీలు తీసివేశారు. ఇది చూసిన స్థానిక ప్రజలు ఆశ్చర్య పోయారు...కానీ కాంగ్రెస్ నుండి ఝాన్సీ రెడ్డి దిగడంతో ఎర్రబెల్లికి భయం పుట్టిందని ప్రజలు గుసగుసలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

**ఆడపులి దిగింది అందుకే ఎర్రబెల్లికి భయం వేస్తోంది**

ఆడపులి దిగింది అందుకే ఎర్రబెల్లికి భయ్యం చొచ్చుకుంది. అందుకే కాంగ్రెస్ ఫ్లెక్సీలు తీసివేశారు. పక్క ఎర్రబెల్లికి మేము మా కాంగ్రెస్ నేతలు బుద్ధి చెపుతాం.....సారుకు మూడుసార్లు అవకాశం ఇచ్చారు. ఈ సారి మాత్రం మనం మన అక్క హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని గెలిపించాలి. ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లో లేకపోయిన వారి కుటుంబం ప్రజా సేవ కొరకు పాటు పడ్డారు ఒక్కసారి ఆలోచించండి రాజకీయ పదవులు లేకున్నా ప్రజా సేవ చేశారు ప్రజల కోసం పాటు పడ్డారంటే మనం అర్ధం చేసుకోవాలి...

## బాబు జగ్జీవన్ రావ్ కు నివాళులు అర్పించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు. మంగళ పెల్లి హుస్సేన్



**శుభ తెలంగాణ :** బావి భారతదేశ ఉప ప్రధాని సేవలు వెలకట్టలేనిది హ్యూమన్ రైట్స్ తొర్రూర్ డివిజన్ జూలై 06 గురువారం స్థానిక మున్సిపల్ కేంద్ర లో మహబూబాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, కమిటీ సభ్యులు కలిసి, జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసి భారత ఉప ప్రధానిగా పనిచేసే కార్మిక శాఖ మంత్రిగా సేవలందించారని అదేవిధంగా భారత స్వతంత్ర సమరయోధుడు, నవ సమాజ నిర్మాత అన్ని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ జస్టిస్ ప్రజెంట్ ఒగ్గు అమరేందర్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదె కృష్ణ,ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## ఆరాధ్య ఫౌండేషన్ మండల నూతన కమిటీని ఎన్నిక



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూరు మండల తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ గారి అద్వర్యంలో కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: బాల్లే రాజు, ఉపాధ్యక్షులు:జెట్టి గణేష్, నవీన్ చారి, గౌరవ అధ్యక్షులు:శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి:మద్ది మురళి, కోశాధికారి:సుధీర్, కార్యదర్శి:సుధాకర్, సహాయ కార్యదర్శి:మల్లయ్య చారి, నరసింహ చారి గార్లను నియమించిన్నారు ఈ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు సేవా చేయాలనే మంచి ఉదేశంతో ఈ కమిటి లను ఎన్నుకున్నాము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాడోజు మధనా చారి, వంగల ఎల్లయ్య, చిప్పలపల్లి నరేష్, చిప్పలపల్లి శంకర్, మహేందర్ నాయక్ ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




**సంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏర్పుల నరోత్తం గారు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నరోత్తం గారు గతంలో జహీరాబాద్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు టీడీపీ తరపున ఎమ్మెల్యే గా పోటీచేశారు. ఈ సందర్భంగా నరోత్తంగారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జహీరాబాద్ నియోజక వర్గ మేలు కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. కెసిఆర్ గారి నాయకత్వంలో పార్టీ లో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. వారి మార్గదర్శకత్వంలో పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు

## తొర్రూరు మున్సిపాలిటీ... కమిషనర్ గా సరస్వతి



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, మున్సిపాలిటీ, కమిషనర్ గా, నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సరస్వతి, గతంలో కమిషనర్ గా పనిచేసిన, సింగారపు కుమార్, స్థానంలో, వీరిని భర్తీ చేయడం జరిగినది, సరస్వతి, హైదరాబాద్ నుండి, తొర్రూర్ డివిజన్ కేంద్రానికి , ట్రాన్సఫర్ అవ్వడం జరిగినది, గతంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సింగారపు కుమార్, తన స్థానం, ఎంపీడీవో కార్యాలయానికి, ఎంపీడీవో గా వెళ్లడం జరిగినది, ఏదేమనప్పటికీ, నూతనంగా బాధ్యతలను స్వీకరించిన, మున్సిపల్ కమిషనర్ అయినా, సరస్వతి, తన బాధ్యతను తన సక్రమంగా నిర్వహించి, ఇటు తన వృత్తికి, తొర్రూరు పట్టణానికి డివిజన్ కు, మంచి పేరు తీసుకురావాలని, ఆశిస్తూ, తొర్రూరు మున్సిపాలిటీకి, ఏర్పడిన తర్వాత నూతనంగా, ఒక మహిళ కమీషనర్ గా, బాధ్యతలను స్వీకరిస్తున్న, సరస్వతికి, ఇవే మా శుభ, స్వాగతాలు, అని, మున్సిపాలిటీ అధికారులు, వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు..

## స్వర్ణకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



**శుభ తెలంగాణ :**స్వర్ణకార సంఘం తొర్రూరు మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు మహబూబాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా మామిండ్లపల్లి నాగేష్, ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి వెంకన్న లు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శులుమాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ ఎన్నికల్లో గెలిపించినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, మండలంలోని స్వర్ణకార సంఘం సభ్యులు సభ్యులకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి ఆదుకుంటామన్నారు. ప్రభుత్వ నుండి వచ్చే ప్రతిఫలాలను ప్రతి ఒక్క స్వర్ణకారుల సభ్యులకు అందేలా కృషి చేస్తామన్నారు. అనంతరం ఎన్నికైన వారిని జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మోత్కూరు శంకర్,ప్రధాన కార్యదర్శి కృపాకర చారి,కోశాధికారి తుమ్మనపల్లి నాగేంద్ర చారి, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కుటుంబానికి పరామర్శించిన సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి



**శుభ తెలంగాణ :**మండల పరిధిలోని ముద్దునూరులో ఇటీవల మృతి చెందిన కుర్నవల్లి సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి నారాయణ కుటుంబాన్ని సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి గురువారం పరామర్శించారు ముందుగా నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు నారాయణ గుండెపోటుతో మృతి చెందటం దురదృష్టకరమన్నారు కార్యక్రమంలో మాజీ చైర్మన్ నల్లబోతు పద్మ,బిఆర్ఎస్ నాయకులు నల్లబోతు రామారావు ,ఇనపనూరి సీతయ్య, యరమల రామిరెడ్డి పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com